DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, ఫిబ్రవరి 11, 2026

## మా గోడు కాస్త వినండి సారూ

- భారీ వాహనాలు, బొగ్గు లారీల ద్వారా విపరీతంగా పెరుగుతున్న వాయు కాలుష్యం
- రోగాల బారిన పడుతున్న ప్రజానీకం-పట్టించుకోని అధికారగణం
- కాళీమాత ఏరియా, మరియు గాంధీనగర్ వాసుల అరణ్య రోదన

4 లో





# వెరీ గుడ్ వెంకయ్య

- మేడారం జాతర సక్సెస్ లో కీలకం
- జాతరలో పారిశుద్ధ్యం పనులు బేష్
- పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల తో సమన్వయం
- నెల రోజులుగా పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నం
- పారిశుద్ధ్య రహిత మేడారమే అతని లక్ష్యం
- జాతర సక్సెస్ లో వెంకయ్య మార్క్
- నాలుగు సార్లు తల్లుల సేవలో తరించిన డిపిఓ

8,9 లో

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంలో ములుగు జిల్లా డిపిఓ వెంకయ్య కీలక భూమిక పోషిస్తున్నారు. ములుగు జిల్లా డిపిఓగా నియామకమైనప్పటి నుండి 4 జాతరలను విజయవంతంగా నిర్వహించి అధికారులు, మంత్రుల మన్ననలు పొందారు. పారిశుద్ధ్యరహిత మేడారమే లక్ష్యంగా అతడు అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్నారు. గత నెల రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరుస్తూ రాత్రనక పగలనక పనులు చేపడుతున్నారు. ఇంతమంది అధికారులు ఉన్నప్పటికీ పారిశుద్ధ్య పనుల్లో డిపిఓ వెంకయ్య తనకంటూ ఒక గుర్తింపు పొందారు. మేడారంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అతడి సేవలు మరువలేనివి. జాతరలో విధులు నిర్వహిస్తున్న డిపిఓ వెంకయ్య సేవలను అటు భక్తులు ఇటు అధికారులు అభినందిస్తున్నారు.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :

## ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో : ములుగు కొత్త మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.




5 లో

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.
- ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది.
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన.
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

5 లో



# మృత్యువును జయించిన రెండున్నర ఏళ్ల బాలుడు

- వైద్యో నారాయణో హరిః.. కి ప్రతిరూపం భద్రాచలం ప్రభుత్వ వైద్యులు
- చిన్నారికి పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్లు రామకృష్ణ, డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి , డాక్టర్ పి .విజయ రావు బృందం
- ఒక్క గ్రాము రక్తం.. ఊపిరి అందని స్థితి.. పసిప్రాణాన్ని నిలిపిన సర్కారు వైద్యం
- భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యుల అద్భుతం.. నిరుపేద కుటుంబంలో వెలుగులు







**భద్రాచలం, ఫిబ్రవరి 10 (డిడి9 వార్త)**

ప్రభుత్వ ఆసుపత్రి అంటే భయం.. సరైన వైద్యం అందుతుందో లేదో అన్న సందేహం.. ఇవన్నీ నేటి సామాన్యుడి ఆలోచనలు. అత్యవసర స్థితిలో వెళ్తే ప్రాణాలు నిలుస్తాయో లేదో అన్న సందేహం.. ఇలాంటి ఆలోచనలు ఉన్న నేటి సమాజంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు సరికొత్త చరిత్ర సృష్టించారు. మృత్యువుతో పోరాడుతున్న ఒక నిరుపేద చిన్నారికి అత్యుత్తమ వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించారు. కేవలం ఒక గ్రాము హీమోగ్లోబిన్‌తో, ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైన స్థితిలో ఉన్న బాలుడిని కాపాడి వైద్యో నారాయణో హరిః అని నిరూపించారు.

సాధారణంగా ఒక మనిషి శరీరంలో హీమోగ్లోబిన్ శాతం పడిపోతేనే ప్రాణాపాయం అంటారు. అలాంటిది కేవలం ఒక గ్రాము (1 gm%) హీమోగ్లోబిన్‌తో, కొనఊపిరితో ఉన్న ఒక రెండున్నర ఏళ్ల చిన్నారిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు మృత్యువు కోరల నుంచి కాపాడారు. వైద్య చరిత్రలో ఒక అద్భుతంగా, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం పై, మరింత నమ్మకాన్ని పెంచి వైద్య చరిత్రలో అద్భుతాన్ని సృష్టించారు.

అది నిత్యం రోగుల రద్దీతో కిటకిటలాడే అత్యవసర విభాగం. అక్కడ పని చేయడమంటే సవాలే.. కానీ, ఆ వైద్యుల గుండెల్లోని మానవత్వం, వృత్తి పట్ల నిబద్ధత ఒక నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపింది. కేవలం 1 గ్రాము హీమోగ్లోబిన్‌తో మృత్యువుతో పోరాడుతున్న రెండున్నర ఏళ్ల చిన్నారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య బృందం అద్భుత చికిత్సతో కాపాడింది.

**వివరాల్లోకి వెళ్తే..**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కిస్టారం గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన రెండున్నర ఏళ్ల బాలుడు మల్లం .నరేష్ తీవ్ర రక్తహీనతతో కొనఊపిరితో , ఊపిరి తీసుకోలేని విషమ పరిస్థితుల్లో ఫిబ్రవరి 5 తేదీన మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వచ్చాడు. డ్యూటీలో ఉన్న డాక్టర్ కే. గోపాల కృష్ణ బాలుడి యొక్క విషమ పరిస్థితిని చూసి వెంటనే అడ్మిట్ చేసి హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణకు , పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డిలకు బాబు యొక్క క్రిటికల్ పరిస్థితిని తెలియజేశారు.ఆర్థిక స్తోమత లేక, దూర ప్రాంతాలకు వెళ్లలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి వైద్యులు చలించిపోయారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, శిశువైద్యనిపుణులు డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ పి. విజయరావుల పర్యవేక్షణలో తక్షణమే చికిత్స ప్రారంభించారు.

**-- కదిలించిన సోదరి మమకారం**

చికిత్స పొందుతున్న తమ్ముడి చెంతనే ఉండి, ఆ చిన్నారి సోదరి పాలు తాగిస్తూ తమ్ముడిని ఓదారుస్తున్న తీరు ఆసుపత్రి సిబ్బందిని కన్నీరు పెట్టించింది. "ఆ పాప కళ్లలోని అమాయకత్వం, తమ్ముడిపై ఆమె చూపిస్తున్న ప్రేమ మమ్మల్ని కదిలించాయి. ఆ బాబుకి ఏమైనా జరిగి ఉంటే ఆ పాప ముఖం చూడటం ఎవరివల్లా అయ్యేది కాదు" అని వైద్యులు భావోద్వేగానికి లోనయ్యారు.

**అద్భుతాలకు కేరాఫ్ అడ్రస్..**

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, 'గోల్డెన్ అవర్' (కీలక సమయం)లో అందిన చికిత్స, ఆక్సిజన్ సదుపాయం ఆ బాబును మృత్యువు దరిదాపుల నుంచి క్షేమంగా వెనక్కి తీసుకువచ్చాయి. రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పనిచేసే భద్రాచలం ఏరియా ఆసుపత్రి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. సకాలంలో

# స్కూలు బస్సు .... తనిఖీలు తుస్సు ...?

- -స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యంతో అగ్నిప్రమాదం.
- -బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.



**చిట్యాల ఫిబ్రవరి 10 (డిడి 9 వార్త)**

విద్యా, రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం వెరసి పసి పిల్లలకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే ఆయా శాఖల అధికారులు, కొద్ది రోజులకే తమ సహజ గుణంతో చల్లబడి పోతున్నారనడానికి జరుగుతున్న సంఘటనలే సజీవ సాక్షాలుగా నిలిస్తున్నాయి.

చిట్యాల మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన రైసింగ్ సన్ పాఠశాల యాజమాన్యం ఫిట్నెస్ లేని బస్ లను వాడుతున్న,ఆర్టీఏ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం వల్లనే గత నాలుగు రోజుల క్రితం పాఠశాల బస్సు అగ్నికి ఆహుతి అయిందని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. పాఠశాల నుండి పిల్లలను ఇంటికి తీసుకొచ్చే క్రమంలో బస్సులో ఒకసారిగా మంటలు చెలరేగడంతో పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు బస్ డ్రైవర్ తో పాటు పిల్లలను కిందికి దింపడంతో ప్రాణ నష్టం తప్పిందని ఆయన అన్నారు. ఈ ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న కూడా ఇప్పటివరకు అధికారులు స్కూల్ యజమాన్యంపై విచారణ జరపకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.విద్యాశాఖ అధికారులు, జిల్లా రవాణా అధికారులు ప్రైవేట్ పాఠశాల బస్సులను తనిఖీ చేయకుండా మామూళ్ల మత్తులో ఉన్నారని దీని ద్వారా విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు ఇబ్బందికరంగా మారిందని ఆ పాఠశాల స్కూలు వ్యాన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని కానీ ఒకవేళ ఏదైనా సంభవిస్తే వారి తల్లిదండ్రులకు తీరని శోకంగా మారేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజనాల రవీందర్ మణికుమార్ సదానందం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**భూపాలపల్లి ఫిబ్రవరి 10 ( డిడి 9 వార్త )**






పురపాలక ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బ్యాలెట్ బాక్స్ లు నిల్వచేయడానికి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ ఓట్ల లెక్కింపు కొరకు ఏర్పాటు చేయనున్న సింగరేణి మినీ ఫంక్షన్స్ హాల్ ను పరిశీలించి కౌంటర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై అధికారులకు సూచనలు చేశారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ లో 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఓటర్లు నిర్భయంగా రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకావాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా 86 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పిఓలు, ఏపీవోలు, ఓపివోలుకు ఎన్నికల నిబంధన ప్రకారం శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# ఆయిల్ ఫెడ్ క్యాలెండర్ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**అశ్వరావుపేట:ఫిబ్రవరి10 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫెడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు ఇంకా మెరుగైన సాగు విధానాన్ని చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట అప్పారావుపేట ఆయిల్ ఫెడ్ అధికారులు ఆయిల్ ఫామ్ తెలంగాణ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ గారు అశ్వరావుపేట దమ్మపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు అత్యుత్తరావు కె.వి కాసాని నాగప్రసాద్ పాల్గొన్నారు

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గుండాల ఫిబ్రవరి 10 (డి డి 9 వార్త).**



వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులుగా మానాల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్,కోశాధికారిగా తవిడిశెట్టి రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్,గౌరీశెట్టి శరత్, తాటి పల్లి సత్యం, శ్రీరంగం శ్రీనివాస్, ఐత శ్రీశైలం, అయితే నాగమల్లయ్య, అయితే పూజిత్, తాటికొండ వీరన్న, పాలడుగు భరత్. గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండల కేంద్రంలోని డిఆర్డిఓకి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల కార్యచరణ సమితి ద్వారా గత 24 నెలలుగా ఆఫీస్ మెయింటెనెన్స్ అయినా కరెంట్ బిల్లు ఇంటర్నెట్ బిల్లు ప్రింటర్స్ పేపర్ మరియు స్టేషనరీ బిల్లులు ఇవ్వకుండా మండల కార్యాలయంలో పనిచేసే ఉపాధి హామీ ఉద్యోగులు అప్పులు చేసి కార్యాలయ నిర్మాణ ఖర్చులు భరించాల్సి వస్తుందని గత 24 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వని యెడల స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అన్ని మండలాలలో ఈనెల 16వ తారీకు నుంచి ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని డిఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ చైర్మన్ నారగోని సునీత మరియు ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ మాలోతరాజు కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ ఇసీల సంఘం నుంచి మనోహర్ , ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, నరేందర్, గణేష్, విజయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.





## 14 నుంచి పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**జనగామ పాలకుర్తి ఫిబ్రవరి 10(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని ప్రసిద్ధ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 5 రోజులు పాటు మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో లక్ష్మప్రసన్న తెలిపారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల ముఖ్య ఘట్టంగా ఈ నెల 15 నా స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నాయి మరియు గ్రామోత్సవం, రథోత్సవం వంటి కార్యక్రమాలు కూడా భక్తుల మధ్య భక్తి వాతావరణంలో జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాద పంపిణీ క్యూలైన్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో పేర్కొన్నారు.

# మాన్సింగ్ తండా పాఠశాలను సందర్శించిన ప్యానల్ టీం

- **విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి**
- **ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**
- **బోధనలో టిఎల్ఎమ్ వినియోగించాలి**
- **ఎఫ్ ఎల్ ఎస్ ను అమలు చేయాలి**
- **టీం బృందం సభ్యులు వేణుగోపాల్, రాజయ్య, దిలీప్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పానల్ టీం బృందం సభ్యులు ఓదెల వేణుగోపాల్, ఆడిచర్ల రాజయ్య, దిలీప్ లు అన్నారు. ములుగు మండలంలోని మాన్సింగ్ తండా ప్రాథమిక పాఠశాలను వారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సమగ్ర ప్రగతిని, విద్యా ప్రగతికి సంబంధించిన విషయాలతో పాటు పాఠశాల మౌలిక వసతులపై కూడా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతము, గ్రేడ్ వివరాలు, పరిసరాల పరిశుభ్రత, రక్షిత మంచినీరు అందించడం, మరుగుదొడ్ల నిర్వహణ, రుచికరమైన మధ్యాహ్న భోజనం తదితర విషయాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని వారు సూచించారు. ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్ 1,2 ఎక్సమ్ పేపర్లు, లైబ్రరీ బుక్స్ గ్రేడింగ్, క్లాస్ రూమ్ లెస్సన్ అబ్జర్వేషన్, మిడ్లైన్, రిపోర్ట్ లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి వచ్చిన అంశాలపై ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.



# పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి నివేదిక సమర్పించాలి

- **గోదావరి నది పుష్కరాలు–2027 ఏర్పాట్లపై సమీక్ష సమావేశం లో**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ

జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల శాఖ, వైద్య, పర్యాటక శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మా గోడు కాస్త వినండి సారూ...

- **భారీ వాహనాలు, బొగ్గు లారీల ద్వారా విపరీతంగా పెరుగుతున్న వాయు కాలుష్యం..**
- **రోగాల బారిన పడుతున్న ప్రజానీకం -- పట్టించుకోని అధికారగణం.**
- **కాళీమాత ఏరియా, మరియు గాంధీనగర్ వాసుల అరణ్య రోదన.**

**మణుగూరు. ఫిబ్రవరి 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని కాళీమాత ఏరియా మరియు గాంధీ నగర్ ప్రాంతాలలో భారీ వాహనాల అతివేగం వల్ల కలుగుతున్న తీవ్ర దుమ్ము కాలుష్యం మరియు ట్రాఫిక్ సమస్యల వలన మణుగూరు పట్టణ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు లారీలు మరియు ఇతర భారీ వాహనాలు కాళీమాత ఏరియా మరియు గాంధీ నగర్ జనావాస ప్రాంతాల గుండా వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్తున్నాయి. దీనివల్ల విపరీతమైన దుమ్ము మరియు ధూళి రేగి, నేరుగా ప్రజల ఇళ్లలోకి చేరుతోంది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, ప్రజలు తినే ఆహారం మరియు కట్టుకునే బట్టలపై సైతం దుమ్ము పేరుకుపోయి, స్థానికులు తీవ్రమైన నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికే పట్టణ ప్రజలు ఓ.బి (OB) మరియు బిటిపియస్ (BTPS) కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతుండగా, ఈ అతివేగ రవాణా వల్ల సమస్యలు మరీ తీవ్రతరమయ్యాయి.

- ప్రధాన రహదారిపై మరియు సి.ఎస్.పి. (CSP) కాటా పరిసరాల్లో భారీ వాహనాలను క్రమపద్ధతి లేకుండా నిలుపుదల చేయడం వల్ల సాధారణ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.
- నిరంతరం పీల్చే ఈ బొగ్గు దుమ్ము వల్ల పిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు.
- జనావాసాల మధ్య వాహనాల అతివేగం ప్రాణాపాయ స్థితిని కలిగిస్తోందనీ.. కావున పట్టణ ప్రజల క్షేమం దృష్ట్యా, సింగరేణి యాజమాన్యం వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాళీమాత ఏరియా, గాంధీ నగర్ మరియు ఇతర జనావాస ప్రాంతాలలో వాహనాల వేగాన్ని కఠినంగా నియంత్రించాలి.

దుమ్ము రేగకుండా ప్రధాన రహదారిపై మరియు కాటా ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నీటిని చల్లించాలి.

రహదారిపై వాహనాలు నిలపకుండా, భారీ వాహనాల కోసం ప్రత్యేకంగా ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి.

బొగ్గు రవాణా చేసే ప్రతి లారీపై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు ఉండేలా చూడాలి.

పైన పేర్కొన్న అంశాలను మానవీయ కోణంలో ఆలోచించి తక్షణమే తగిన చర్యలు చేపట్టి పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని మంగళవారం నాడు బస్తీ ప్రజలందరి తరపున గడ్డం. రాము సింగరేణి కాలరీస్ మణుగూరు జనరల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందించడం జరిగింది.



# ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి

**జనగామ ఫిబ్రవరి10(డిడి9) వార్త**



జిల్లా లో మున్సిపల్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారు

అలాగే జనగామ మున్సిపాలిలో 30 వార్డులు, గాను 66 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు తో పాటు స్టేషన్ ఘన్‌పూర్ లో 18 వార్డులకు 36 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని అన్నారు.

అలాగే జిల్లాలో రేపు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 62 వేల 595 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో జనగామ మొత్తం 44,045 ఓటర్ల లో పురుషులు 21,358, స్త్రీలు 22,678 ఓటర్లు, ఇతరులు 9 మంది ఓటర్లు ఉన్నారని అలాగే స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ లో మొత్తం 18,550 మంది ఓటర్లకు పురుషులు 8,913 మంది స్త్రీలు 9,636 మంది అలాగే ఇతరులు ఒక్కరు ఓట హక్కు కలిగి ఉన్నారని, వీరందరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

జనగామ మున్సిపాలిటీలో 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు మరియు 240 ఇతర పోలింగ్ అధికారులు అలాగే స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్‌లో 44మంది ప్రిసైడింగ్ , 44 మంది సహాయ ప్రిసైడింగ్ మరియు 132 మంది ఇతర పోలింగ్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. అలాగే జనగామ మున్సిపాలిటీలో 28 , స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటికి 9 మంది మైక్రో అబ్జర్వర్స్ను నియమించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో... ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన జరుగకుండా ఇప్పటికే FST SST & MCC బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 9 మంది జోనల్ ఆఫీసర్స్ను, 9 మంది రూట్ అధికారులను నియమించామని తెలిపారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీల్లో ఒక్కొక్కరి వ్యయ (ఖర్చుల) పరిశీలకులను నియమించామని అన్నారు. ఈ నెల 11వ, తేది ( బుధవారం) రోజును ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సజావుగా, పారదర్శకంగా , ప్రశాంత వాతావరణలో ఎన్నికలు జరుపుటకు ప్రజలు సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫోటోతా కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును 100 శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ కు 22మంది, జనగామ మున్సిపల్ కు 36 మంది కౌంటింగ్ సూపర్‌మైజర్స్ ను.. అలాగే స్టేషన్ ఘన్ పూర్ కు 44 మంది , జనగామ మున్సిపల్ కు 72 కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రక్రియను పూర్తిగా వెబ్ కాస్టింగ్ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు ఈ నెల 13వ తేదిన ఓట్ల లెక్కింపు జరుతుందని, స్టేషన్ ఘన్పూర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ (జూనియర్‌కాలేజ్), అలాగే జనగామలో ఏకశిల బీఈడి కాలేజ్, ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- **ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.**
- **ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది.**
- **డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన.**
- **పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

బుధవారం జరగనున్న ములుగు మున్సిపాలిటీ ఒకటవ పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్ , మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని వివరించారు. ములుగు మున్సిపాలిటీ లో 20 వార్డులకు గాను 83 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 13వేల 500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓలను నియమించడంతో పాటు ఎఫ్ ఎస్ సి, ఎస్ ఎస్ టి బృందాలతో వందమంది అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 40 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

**బోనకల్,ఫిబ్రవరి10,(డిడి9 వార్త):**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మండల పరిధిలోని కలకోట ఎస్సీ కాలనీలో తెలంగాణ సాంస్కృతిక సారథి పమ్మి రవి ఆధ్వర్యంలో మాట పాట కళాజాత నిర్వహించడం జరిగింది, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ట్రాక్టర్ ద్వారా తరలింపు,ఆరోగ్యమే అందరి బాధ్యతల పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపల్లి అనిత,గ్రామ పెద్దలు కిషోర్ బాబు,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,కళాకారులు అలవాల నందు,బొమ్మెర ముత్యం,గోవింద గురవయ్య, యంగల కుమారి పాల్గోన్నారు.






## ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులు

- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు కొత్త మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి: ఓటర్ గుర్తింపు కార్డు. ఆధార్ కార్డు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు. ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు. డ్రైవింగ్ లైసెన్స్. పాన్ కార్డు. ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు. భారతీయ పాస్‌పోర్టు. ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్కేం ద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు. ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు. దివ్యాంగుల గుర్తింపు కార్డు. పట్టాదార్ పాస్ పుస్తకం. రేషన్ కార్డు. ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్వ్యా తంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు. పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనగామఫిబ్రవరి 10( డిడి9) వార్త**

ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుమళ్ళ బాపురాజు (36) కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 25,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిచారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి మండల నాయకులు ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి , కేసిరెడ్డి సురేందర్ రెడ్డి సర్పంచ్ కుర్రె మల్లయ్య యాదవ్, ఉప సర్పంచ్ సుంకరి కరుణాకర్, ఇరుమల్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ అనంతరం సుధాకర్, భూక్య జుమ్లాల్ నాయక్,సుంకరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



- **భక్తి, శ్రద్ధలతో స్వామివారికి పూజలు.**
- **రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంతో,ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడి.**

**మణుగూరు. ఫిబ్రవరి 10 (డి డి 9వార్త)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక ఆర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి భద్రతలు మరియు నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ప్రార్థించారు. భక్తులతో కలిసిమెలిసి ఆలయ పరిసరాల్లో సందడి చేస్తూ, సంప్రదాయ పద్ధతిలో స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, "కొమురవెల్లి మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చేలా సేవ చేయడానికి భగవంతుడు శక్తి, ధైర్యం ఇవ్వాలని ప్రార్థించాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బండారి సాంబశివ రావు, కుర్రం రవి, స్థానిక ఆలయ అర్చకులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రూ.1.24 కోట్ల వ్యయంతో సిసి, బీటి,రోడ్లు

- **ప్రజలకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం**
- **కార్పొరేటర్ అర్చన జయప్రకాష్**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 10(డిడి 9వార్త)**

శివరాంపల్లి శిశుమందిర్ పరిసరాల్లో రూ.49 లక్షలు,బుద్వేల్ గ్రామం,అలాగే గ్రీన్ సిటీ ప్రాంతాల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి,బీటి,రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టామని డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ తెలిపారు.మొత్తం రూ.1.24 కోట్ల నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల ప్రధాన లక్ష్యం ప్రజల జీవన సౌలభ్యం మెరుగుపరచడమేనని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యలకు ఈ రోడ్లతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు.ప్రజలు పనుల నిర్వహణలో సహకరించి, పూర్తైన తర్వాత రోడ్లను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజనీకాంత్ గౌడ్, బండ్ల నరేందర్, శ్రీనివాస్,ఆదిత్య, ఇద్రిస్,రాజుగౌడ్, సురేష్, సూర్యప్రకాష్ రెడ్డి, శివాజీ, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం పెంచాలి, సమస్యలు పరిష్కరించాలి..

- **ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు.**

**ఫిబ్రవరి 10 డిడి9 వార్త వెంకటాపురం.**

ఈనెల 12వ తేదీన నిర్వహించబోయే అఖిలభారత సమ్మెకు అనుమతి మంజూరు చేయాలను కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాన్ని పెంచాలని కోరుతూ, పలు సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో మండలంలోని 18 గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నట్లు వాపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు వై రంజిత్,జె శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, ఏ మోహన్ రావు, వై రాము, వై ప్రవీణ్, పి శాంతమూర్తి, పి వెంకటేశ్వర్లు, సిహెచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మేడారం జాతర విజయవంతంలో ప్రతి ఒక్కరి కృషి వెలకట్టలేనిది

- **విజయోత్సవంలో భాగంగా జిల్లా పోలీసు బలగానికి బడాఖానా**
- **నిర్వహించిన ములుగు ఎస్పీ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో ;**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా శాంతియుతంగా విజయవంతం చేసినందుకు గాను జిల్లా పోలీసు బలగానికి కృతజ్ఞతగా ములుగు జిల్లా పోలీసు అధికారి కేకాన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ బడాఖానా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ జాతరను నిర్వహించే బాధ్యత దక్కడం అదృష్టంగా భవిస్తున్నట్టు తెలియచేసారు. హోంగార్డ్స్ స్థాయి నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది జాతర నిర్వహణలో చూపిన అంకితభావం, కష్టపడి చేసిన సేవలను ప్రశంసించారు. ముఖ్యంగా మేడారం జాతర విధుల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ పోలీసు బలగం చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొంటూ, వివిధ జోన్లు, సెక్టార్లలో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి, ముక్యంగా జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



బడాఖానా అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పలువురు పోలీసు సిబ్బంది నృత్యాలు, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. అనంతరం ఎస్పీ గారితో కలిసి పోలీసులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఏఎస్పీ ఎటూరునాగారం మనన్ బట్, డీఎస్పీ ములుగు శ్రీ రవీందర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

**గోవిందరావుపేట,ఫిబ్రవరి,10( డి డి 9 వార్త)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పసర గ్రామంలోని సిఐటియు కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక చట్టాలు హక్కులను హరించారని ఆయన ఆరోపించారు. దీంతో కనీస వేతన చట్టం,సామాజిక భద్రత,సమ్మె చేసుకునే హక్కు,సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డి దారిన తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు.ఈ నెల 12న దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గరుగు ఐలయ్య,అంబాల మురళి,పల్లపు రాజు, కదారి నాగరాజు. ఊకే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్!

- **ట్రాక్టర్ యజమాని,అతనికి సహకరిస్తున్న మరో ఇద్దరిపై కేసు నమోదు**




**బోనకల్,ఫిబ్రవరి10,(డిడి9 వార్త):**
ఆంధ్రాప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణ జిల్లా వత్స వాయి మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన తాటి మణికంఠకు చెందిన ట్రాక్టరు ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా ఇసుకను తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన గోవిందాపురం ఏ గ్రామం గుండా ఆక్రమ రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న పోలీసులు సదర్ ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఆక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ యజమానితోపాటు అతనికీ స్థానికంగా అన్నీ తామై గత కొన్ని నెలలుగా సహకరిస్తున్న గోవిందాపురం(ఏ)గ్రామానికి చెందిన వడ్డెబోయిన గోపి,ఉపేందర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ డిపార్ట్మెంట్, రవాణా శాఖకు అప్పగించాలి:స్థానికులు ఇదిలా ఉండగా మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానిపై,అతని సహకరిస్తున్న మరో ఇద్దరిపై చీటింగ్ కేసు పెట్టడంతో పాటు మైనింగ్ డిపార్ట్మెంట్,రవాణా శాఖ అధికారులకు అప్పగిస్తే కొంతమేర ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ రవాణా అరికట్టవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# భద్రాచలంలో 'సీఎం కప్' జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపికలు

- **గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటడమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం, ఫిబ్రవరి 10 డిడి9 వార్త**
గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని అంతర్జాతీయ స్థాయి విజేతలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 'సీఎం కప్' రెండో ఎడిషన్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ సెంటర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు:

**అంతర్జాతీయ స్థాయిలో ఏజెన్సీ కీర్తి**

సిటీ స్టైల్ జిమ్ కోచ్ మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, సొంత ఖర్చులతో వారిని ప్రోత్సహిస్తూ మూడం వంశీ వంటి గిరిజన బిడ్డలను ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ విజేతలుగా నిలబెట్టడం గర్వకారణమని కొనియాడారు. వయసు కేవలం అంకె మాత్రమే: 73 ఏళ్ల శంకర్రావు స్ఫూర్తి ఈ పోటీల్లో 73 ఏళ్ల పవర్ లిఫ్టర్ డి.వి. శంకర్రావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ, పట్టుదలతో శ్రమించి నాలుగు బంగారు పతకాలు సాధించడమే కాకుండా.. బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్, గ్రేట్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థల గుర్తింపు పొందడం అద్భుతమని ఎమ్మెల్యే ప్రశంసించారు. వయసుతో నిమిత్తం లేకుండా శంకర్రావు సాధించిన విజయం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ, ప్రముఖ నేతలు మహంతి వెంకటకృష్ణాజి, అబ్దుల్ ఫరూఖ్, కావేటి రమేష్, కోమండ్ల వేణులతో పాటు క్రీడాకారులు మామిడి భూమిక, నిశాంత్, పవన్ మరియు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పవర్ లిఫ్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులలో ఖాతాదారుల ఇక్కట్లు..

- **వృద్ధుల నుండి ఉద్యోగుల వరకు ఆ శాఖ లో ఇబ్బందులే..**
- **ప్రభుత్వం అందించే పెన్షన్ తీసుకోవాలంటే గంటల తరబడి అక్కడ వేచి ఉండాల్సిందే..**
- **ప్రభుత్వరంగ బ్యాంకులలో ఇవేమి సేవలు.. ?**
- **సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి.**

**మణుగూరు. ఫిబ్రవరి 10 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. బ్యాంకుల జాతీయకరణ తో నాటి ప్రధానులు, ఖాతాదారుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు అమలు చేసినా, పారదర్శకంగా సేవలు అందించడంలో పట్టణం లోని ఓ ప్రభుత్వ రంగ బ్యాంక్ మేనేజర్ వ్యవహార శైలితో నిత్యం ఆ బ్యాంకులో ఖాతాదారులకు ఇబ్బందులు తప్పడం లేదని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆరోపించారు. ఖాతాదారులకు అభ్యర్థన మేరకు ఆయన బ్యాంకు ని సందర్శించి వినియో గదారుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్నె రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకులో సేవ లను అందించడంలో బ్యాంకు మేనేజర్ తో పాటు సిబ్బంది కూడ వైఫల్యం చెందా రన్నారు. వృద్ధుల నుండి, ఉద్యోగుల వరకు ఆ శాఖలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శాఖ వ్యవహారాలను పట్టించుకోవాల్సిన , ఆ మేనేజర్ నిత్యం ఏసీ గదిలో తన రూములోనే ఉండడం తో సేవలు అందించడం లేదన్నారు. ఎవరైనా ఇదేంటి సార్ ప్రభుత్వం అందించే, పెన్షన్ తీసుకోవాలని సార్ అని అంటే వృద్ధుల పై అక్కడ నిలబడండి అంటూ, వృద్ధుల నుండి, ఉద్యోగుల వరకు, మీరు ఎవరైతే నాకేంటి అంటూ మేనేజర్ రుబాబు ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఆ మేనేజర్ లక్షలు వేతనాలు తీసుకుం టూ వినియోగదారులకు, డిపాజిట్ దారులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్(ఆర్ఎం)కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.






# దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న యూనియన్ సభ్యులు....

**ఖమ్మం, ఫిబ్రవరి 10 (డీడీ9 వార్త):**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం & సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇన్‌చార్జ్‌గా సేవలందిస్తున్న తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

యూనియన్ గౌరవ అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో పలు అనాథ ఆశ్రమాల్లో బియ్యం, దుప్పట్లు, పండ్లు మరియు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. దయాకర్ రెడ్డి గారు యూనియన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుండే మంచి మనసున్న నాయకుడని సభ్యులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ వైస్ ప్రెసిడెంట్లు పాషా, భద్రం, గిరి, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, రామ్మూర్తి, జాయింట్ సెక్రటరీ నరసింహారావు, హనుమంతు, ఈసీ సభ్యులు దిలీప్, వడ్లకొండ శీను, శ్రీకాంత్, ఫయాజ్, వెంకటేష్, అలీమ్, అంజి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా యూనియన్ సభ్యులు నవీన్, అన్వర్ పాషా, రమేష్, మూర్తి తదితర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# మంత్రివర్గంలా నూతన శాఖలు ఏర్పాటు గోవర్ధనగిరి

**జనగామ ఫిబ్రవరి 10(డిడి 9వార్త**
గ్రామ పంచాయతీలో ఒక్కో వార్డు సభ్యుడికి ఒక్కో శాఖ

మంత్రివర్గంలా నూతన శాఖలు ఏర్పాటు**

జనగామ జిల్లాలో రఘునాతపల్లి మండల పరిధిలోని గోవర్ధనగిరి

గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో, ఒక్కో వార్డు సభ్యుడికి ఒక్కో శాఖను కేటాయిస్తూ మంత్రి వర్గాన్ని తలపించే విధంగా నూతన శాఖలను సర్పంచ్ తోటకూరి సదానందం ఏర్పాటు చేశారు.

ప్రతి వార్డు సభ్యుడు తనకు అప్పగించిన శాఖ బాధ్యతలను నేరుగా పర్యవేక్షిస్తూ, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించేలా ఈ విధానం అమలు చేస్తున్నట్లు పాలకవర్గం తెలిపింది. పారిశుధ్యం, త్రాగునీరు, రహదారులు, వీధిదీపాలు, వ్యవసాయ, రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ విద్యుత్ శాఖ విద్యాశాఖ ఆరోగ్య శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

ఈ నిర్ణయంతో గ్రామ పాలనలో బాధ్యతాభావం పెరిగి, పనుల అమలు మరింత పారదర్శకంగా జరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఆమనగంటి యాదగిరి వార్డ్ మెంబర్లు, ముప్పిడి దిలీప్ జినుకుల సంపత్ కన్జర్ల మురళి మునీపట్ల ఐలయ్య ఎడ్ల అమృత వుల్లి ఉపేంద్ర దుస్సా మహేందర్ గౌడుగు లావణ్య పల్లపు రజిత తదితరులు పాల్గొన్నారు





# వెరీ గుడ్ వెంకయ్య....

- మేడారం జాతర సక్సెస్ లో కీలక పాత్ర
- జాతరలో పారిశుద్ధ్యం పనులు బేష్
- పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల తో సమన్వయం
- నెల రోజులుగా పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నం
- పారిశుద్ధ్య రహిత మేడారమే అతని లక్ష్యం
- జాతర సక్సెస్ లో వెంకయ్య మార్క్
- నాలుగు సార్లు తల్లుల సేవలో తరించిన డిపిఓ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంలో ములుగు జిల్లా డిపిఓ వెంకయ్య కీలక భూమిక పోషిస్తున్నారు. ములుగు జిల్లా డిపిఓగా నియామకమైనప్పటి నుండి 4 జాతరలను విజయవంతంగా నిర్వహించి అధికారులు, మంత్రుల మన్ననలు పొందారు. పారిశుద్ధ్యరహిత మేడారమే లక్ష్యంగా అతడు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారు. గత నెల రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరుస్తూ రాత్రనక పగలనక పనులు చేపడుతున్నారు. ఇంతమంది అధికారులు ఉన్నప్పటికీ పారిశుద్ధ్య పనుల్లో డిపిఓ వెంకయ్య తనకంటూ ఒక గుర్తింపు పొందారు. మేడారంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అతడి సేవలు మరువలేనివి. జాతరలో విధులు నిర్వహిస్తున్న డిపిఓ వెంకయ్య సేవలను అటు భక్తులు ఇటు అధికారులు అభినందిస్తున్నారు.

**ముందస్తు జాతరనుండే విధులు**

2026 మేడారం జాతర జనవరి 28 నుండి 31 వ నెల తేదీ వరకు జరిగింది. ఈ క్రమంలో భక్తులు జాతర సమయంలో రద్దీ అధికంగా ఉంటుందని నెపంతో నెల రోజులు ముందుగానే పిల్లాపాపలతో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందస్తు జాతర నుండే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి జాతరలో దుర్గంధం రాకుండా తగిన చర్యలు డిపిఓ చేపట్టడం అభినందనీయం. ములుగు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ముందస్తు జాతరనుండే విధులు నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ కార్మికులను పంచాయతీ కార్యదర్శులతో చూస్తూ పరిసరాలను పరిశుభ్రం చేయిస్తూ ప్రజారోగ్యానికి పాటుపడుతున్నారు.

*8 ఏళ్లు నాలుగు జాతరల్లో విధులు

ములుగు జిల్లా డిపిఓ వెంకయ్య విధుల్లో చేరినప్పటి నుండి ఎనిమిది సంవత్సరాలుగా జరిగిన నాలుగు మేడారం జాతరలో అతడు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాడు. జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టారు.

2029 లో ములుగు జిల్లా డిపిఓ గా విధుల్లో చేరినప్పటి నుండి ఆయన జిల్లా ప్రజలతో పాటు జాతర సందర్భంగా కోట్లాదిమందికి సేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బదిలీపై వెళ్లిన వెంకయ్యను తిరిగి మంత్రి సీతక్క ములుగు జిల్లా డిపి ఓగా తీసుకువచ్చి జాతరలో సేవలందించారు.

జాతర సక్సెస్ లో సమన్వయమే అతడి* ఆయుధం మేడారం జాతర సక్సెస్ లో కీలకంగా వ్యవహరిస్తున్న ములుగు డిపిఓ వెంకయ్య సక్సెస్ వెనుక సమన్వయం ఆయుధంగా చేసుకుని పనులు చేపడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ కార్మికులను సమన్వయపరుస్తూ పనులు చేపట్టడంలో ఆయనకు ఆయనే సాటిగా పలువురు చెబుతున్నారు.

స్వచ్ఛ మేడారమే అతని లక్ష్యం

సుమారు 45 రోజులుగా జరిగిన మేడారం జాతరలో పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా డిపిఓ పనిచేశారు. స్వచ్ఛ మేడారం అతని లక్ష్యంగా పెట్టుకొని జాతరకు వచ్చిన భక్తులకు సేవ చేశారు.

**6 వేలమంది పారిశుద్ధ్య కార్మికులతో...**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భారీ సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించారు. జాతర సందర్భంగా రోజుకు 1000 టన్నులకు పైగా జంతు వ్యర్థాలను, ప్లాస్టిక్ చెత్తను శుభ్రం చేశారు. ములుగు డిపిఓ వెంకయ్య పర్యవేక్షణలో లక్షలాదిమంది భక్తుల రద్దీ తర్వాత దుర్గందం, జంతు వ్యర్థాలు తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం జాతరలో కోళ్లు మేకల వ్యర్థాలు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్లు టన్నులకు ది పేరుకుపోవడంతో వాటిని ప్రత్యేక బృందాలు సేకరించి పరిశుభ్రం చేస్తున్నాయి. గద్దెల వద్ద కొబ్బరి చిప్పల సేకరణకు వందమంది పర్యవేక్షణ సిబ్బందినీ నియమించారు. వ్యర్థాల తరలింపుకు 100కు పైగా ట్రాక్టర్లు 16 డోజర్లు 12 జేసీలు 18 స్లీపింగ్ మిషన్లను వినియోగిస్తున్నారు. భక్తుల సౌకర్యం కోసం 57 మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిరంతర నీటి సరఫరా అందించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లు పర్యవేక్షిస్తున్నారు.

**అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు**

మేడారం జాతర సందర్భంగా, జాతర తర్వాత అంటూ వ్యాధులు ప్రబలకుండా జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తల్లుల సేవలో తరించిన అధికారి శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ములుగు డిపిఓ వెంకయ్య నాలుగు జాతరలో విధులు నిర్వర్తించి తల్లుల సేవలో తరించారు.

**ఈగలు, దోమలు కబలకుండా చర్యలు**

మేడారం జాతరలో ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా రసాయనాలు పిచికారి చేసి చర్యలు తీసుకున్నారు. నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ అవసరమైన చోట రసాయనాలను పిచికారి చేశారు. మంత్రి సీతక్కకు కలెక్టర్ దివాకర కు కృతజ్ఞతలు ములుగు డిపిఓ వెంకయ్య

మేడారం జాతరలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా డిపిఓ వెంకయ్య మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పారిశుద్ధ్య పనులు చేపట్టిన కార్మికులకు, పంచాయతీ కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.









# విద్యార్థులు అవగాహన పెంచుకుంటెనె ప్రగతి...!!

- **విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే పునాదులు గట్టిగా పడాలి**
- **కాటాపురం హైస్కూల్‌లో అవగాహన సమావేశం**

**ఏటూరునాగారం క్రైం, ఫిబ్రవరి 10,(డీడీ9 వార్త):** తాడ్వాయి మండలంలోని కాటాపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం అవగాహన తరగతులు నిర్వహించారు. డీఎన్ఆర్ ట్రస్ట్ మరియు మండల విద్యాశాఖ, తాడ్వాయి ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ సుధాకర్ సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ అవగాహన సమావేశానికి మండలంలోని బీరెల్లి, ఇంద్రానగర్, కేజీబీవీ తాడ్వాయి, కాటాపురం పాఠశాలలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు.

పేదరికం చదువుకు అడ్డుకాకూడదు - ప్రతాప్ రెడ్డి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,

పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కావద్దని అన్నారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండి, పరీక్షలను భయ పడకుండా అలవోకగా రాయాలని సూచించారు.

పరీక్షల్లో ఎదురయ్యే ప్రతి సందేహాన్ని సబ్జెక్టు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకున్నప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు.

**పుట్టిన ఊరికి సేవ చేయడం గర్వంగా ఉంది – చక్రవర్తుల శ్రీనివాస్**

గౌరవ అతిథిగా పాల్గొన్న చక్రవర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తాను పుట్టిన ఊరిలోని పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం, అవగాహన కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా పదో తరగతి అన్ని సబ్జెక్టులపై డౌట్స్ క్లారిఫికేషన్ కోసం సబ్జెక్టు నిపుణులను తీసుకువచ్చి, విద్యార్థులకు మార్కులు మెరుగుపడేలా అవగాహన కల్పించారు. అలాగే SSC పరీక్షల్లో పాఠశాల టాపర్‌కు నగదు బహుమతి ప్రకటించారు.

**ఉన్నతంగా ఎదగాలి – సర్పంచ్ దిద్ది మోహన్ రావు**

కాటాపురం సర్పంచ్ దిద్ది మోహన్ రావు మాట్లాడుతూ,

కాటాపురం పాఠశాల విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి – ఎంఈఓ గడ్డి శ్రీనివాస్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఒకేచోట అవగాహన తరగతులు నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం, అవగాహన తరగతులు నిర్వహించడం వంటి డీఎన్ఆర్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. గత పది సంవత్సరాలుగా తన పుట్టిన ఊరును మర్చిపోకుండా పాఠశాలకు సేవలందిస్తున్న చక్రవర్తుల శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే హెడ్మాస్టర్ సుధాకర్‌తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

**సన్మాన కార్యక్రమం**

అనంతరం హెడ్మాస్టర్ సుధాకర్, ఎంఈఓ గడ్డి శ్రీనివాస్, ఎఏపిసి చైర్మన్ భాగ్యలక్ష్మి, నూతన సర్పంచ్ దిద్ది మోహన్ రావు, డీఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి, చక్రవర్తుల శ్రీనివాస్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో DNR ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి ,MEO గడ్డి శ్రీనివాస్,చక్రవర్తుల శ్రీనివాస్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య,బీరెల్లి HM నంద కిషోర్,AAPC చైర్మన్ భాగ్యలక్ష్మి, సబ్జెక్టు నిపుణులు:తెలుగు - చక్రవర్తుల శ్రీనివాస్,ఇంగ్లీష్ - రవి,గణితం - కందాల రామయ్య,జీవశాస్త్రం - పరమేశ్వర్,సామాజిక శాస్త్రం - అశోక్,ఉపాధ్యాయులు సక్రు, జాన్సన్, శ్రీదేవి,విద్యార్థులు పాల్గొన్నారు.


# మేలిమి బంగారంలా మెరుస్తున్న మేడారం

- **దుమ్ము, దూళి, దుర్వాసనకు చెక్**
- **వేలాదిమంది కార్మికులతో పారిశుద్ధ్య పనులు**
- **పనులను వేగవంతం చేసిన కార్యదర్శులు**
- **మంత్రి సీతక్క ప్రత్యేక తనిఖీలు**
- **ప్రశంసలు అందుకున్న డిపిఒ వెంకన్న**

**ఏటూరునాగారం క్రైమ్, ఫిబ్రవరి 10 (డీడీ9 వార్త):** మేడారం జాతర అనంతరం ఆలయ పరిసరాలు అద్దంలా మెరిసిపోతున్నాయి. దుమ్ము, దూళి, దుర్వాసన పూర్తిగా తొలగిపోయి మేడారం పరిశుభ్రతకు నిలువెత్తు నిదర్శనంగా మారింది.

ఈ పారిశుద్య పనులకు నాయకత్వం వహించిన కార్యదర్శులు, వేలాదిమంది కార్మికుల కష్టం, కృషి వర్ణనాతీతం. రోజు రాత్రి, పగలు తేడా లేకుండా ఉరుకులు-పరుగులతో చేసిన శ్రమకు సమ్మక్క-సారలమ్మ తల్లులే సాక్ష్యం.

జాతర సమయంలో భారీగా భక్తులు తరలివచ్చినా, పారిశుద్య పనుల్లో ఎక్కడా అలసత్వం కనిపించలేదు. కొంగలమడుగు, కొత్తూరు, మైసమ్మగుడి అడవుల్లో శాస్త్రీయంగా డంపింగ్ నిర్వహించడంతో పరిసర ప్రాంతాలు శుభ్రంగా నిలిచాయి. డిపిఓ వెంకన్న పర్యవేక్షణలో, కార్యదర్శుల సూచనలు సలహాలతో పనులు వేగంగా కొనసాగాయి. పనుల్లో నిమగ్నమైన కార్మికులు ఎప్పుడు తిన్నారో, ఏమి తిన్నారో తెలియని పరిస్థితుల్లోనూ బాధ్యతగా విధులు నిర్వర్తించారు. జాతర అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్పీతో కలిసి మేడారాన్ని సందర్శించారు. చివరి రోజు పోస్టుజాతర సమయంలో ప్రతి రోడ్డు, ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. పరిసరాల్లో ఎలాంటి దుర్వాసన లేకపోవడం, దుమ్ము లేవకపోవడం చూసి పారిశుద్య పనులను “శభాష్...వెరీ గుడ్” అంటూ అభినందించారు. భక్తులు కూడా మేడారం దర్శనానికి వచ్చి, ఆరోగ్యంగా తిరిగి వెళ్తున్నామని, జలుబు, తుమ్ములు వంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా దర్శనం పూర్తయ్యిందని చెబుతున్నారు. ఇదంతా పారిశుద్య పనుల గొప్పతనమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.





# మృత్యువును జయించిన రెండున్నర ఏళ్ల బాలుడు

- **వైద్యో నారాయణో హరిః.. కి ప్రతిరూపం భద్రాచలం ప్రభుత్వ వైద్యులు**
- **చిన్నారికి పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్లు రామకృష్ణ, డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి , డాక్టర్ పి .విజయ రావు బృందం**
- **ఒక్క గ్రాము రక్తం.. ఊపిరి అందని స్థితి.. పసిప్రాణాన్ని నిలిపిన సర్కారు వైద్యం**
- **భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యుల అద్భుతం.. నిరుపేద కుటుంబంలో వెలుగులు**





**భద్రాచలం, ఫిబ్రవరి 10 (డిడి9 వార్త)**

ప్రభుత్వ ఆసుపత్రి అంటే భయం.. సరైన వైద్యం అందుతుందో లేదో అన్న సందేహం.. ఇవన్నీ నేటి సామాన్యుడి ఆలోచనలు. అత్యవసర స్థితిలో వెళ్తే ప్రాణాలు నిలుస్తాయో లేదో అన్న సందేహం.. ఇలాంటి ఆలోచనలు ఉన్న నేటి సమాజంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు సరికొత్త చరిత్ర సృష్టించారు. మృత్యువుతో పోరాడుతున్న ఒక నిరుపేద చిన్నారికి అత్యుత్తమ వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించారు. కేవలం ఒక గ్రాము హీమోగ్లోబిన్‌తో, ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైన స్థితిలో ఉన్న బాలుడిని కాపాడి వైద్యో నారాయణో హరిః అని నిరూపించారు.

సాధారణంగా ఒక మనిషి శరీరంలో హీమోగ్లోబిన్ శాతం పడిపోతేనే ప్రాణాపాయం అంటారు. అలాంటిది కేవలం ఒక గ్రాము (1 gm%) హీమోగ్లోబిన్‌తో, కొనఊపిరితో ఉన్న ఒక రెండున్నర ఏళ్ల చిన్నారిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు మృత్యువు కోరల నుంచి కాపాడారు. వైద్య చరిత్రలో ఒక అద్భుతంగా, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం పై, మరింత నమ్మకాన్ని పెంచి వైద్య చరిత్రలో అద్భుతాన్ని సృష్టించారు.

అది నిత్యం రోగుల రద్దీతో కిటకిటలాడే అత్యవసర విభాగం. అక్కడ పని చేయడమంటే సవాలే.. కానీ, ఆ వైద్యుల గుండెల్లోని మానవత్వం, వృత్తి పట్ల నిబద్ధత ఒక నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపింది. కేవలం 1 గ్రాము హీమోగ్లోబిన్‌తో మృత్యువుతో పోరాడుతున్న రెండున్నర ఏళ్ల చిన్నారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య బృందం అద్భుత చికిత్సతో కాపాడింది.

**వివరాల్లోకి వెళ్తే..**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కిస్టారం గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన రెండున్నర ఏళ్ల బాలుడు మల్లం .నరేష్ తీవ్ర రక్తహీనతతో కొనఊపిరితో , ఊపిరి తీసుకోలేని విషమ పరిస్థితుల్లో ఫిబ్రవరి 5 తేదీన మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వచ్చాడు. డ్యూటీలో ఉన్న డాక్టర్ కే. గోపాల కృష్ణ బాలుడి యొక్క విషమ పరిస్థితిని చూసి వెంటనే అడ్మిట్ చేసి హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణకు , పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డిలకు బాబు యొక్క క్రిటికల్ పరిస్థితిని తెలియజేశారు.ఆర్థిక స్తోమత లేక, దూర ప్రాంతాలకు వెళ్లలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి వైద్యులు చలించిపోయారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, శిశువైద్య నిపుణులు డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ పి. విజయరావుల పర్యవేక్షణలో తక్షణమే చికిత్స ప్రారంభించారు.

**-- కదిలించిన సోదరి మమకారం**

చికిత్స పొందుతున్న తమ్ముడి చెంతనే ఉండి, ఆ చిన్నారి సోదరి పాలు తాగిస్తూ తమ్ముడిని ఓదారుస్తున్న తీరు ఆసుపత్రి సిబ్బందిని కన్నీరు పెట్టించింది. "ఆ పాప కళ్లలోని అమాయకత్వం, తమ్ముడిపై ఆమె చూపిస్తున్న ప్రేమ మమ్మల్ని కదిలించాయి. ఆ బాబుకి ఏమైనా జరిగి ఉంటే ఆ పాప ముఖం చూడటం ఎవరివల్లా అయ్యేది కాదు" అని వైద్యులు భావోద్వేగానికి లోనయ్యారు.

**అద్భుతాలకు కేరాఫ్ అడ్రస్..**

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, 'గోల్డెన్ అవర్' (కీలక సమయం)లో అందిన చికిత్స, ఆక్సిజన్ సదుపాయం ఆ బాబును మృత్యువు దరిదాపుల నుంచి క్షేమంగా వెనక్కి తీసుకువచ్చాయి. రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పనిచేసే భద్రాచలం ఏరియా ఆసుపత్రి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. సకాలంలో

